తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
27 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

# ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం

○ రాజన్న ఆలయ అభివృద్ధిపై పవర్ ప్రజెంటేషన్ ○ త్వరలో ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి/ వేములవాడ ఆగస్టు 26 (జనంసాక్షి):** వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై మంగళవారం ఆలయ ఓపెన్ స్లాబ్లో గల కళాభవన్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్,ఆలయ ఈఓ రాధాబాయి,స్తపతి వల్లి నాయగం,ఆర్కిటెక్ సూర్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయము ఎలా అభివృద్ధి జరుగుతుందనే వాటిపై పూర్తిస్థాయిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాజన్న భక్తులకు, పట్టణ ప్రముఖులకు, ప్రజలకు ఆర్కిటెక్ట్ సూర్య నారాయణమూర్తి వివరించారు.రాజన్న ఆలయాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నామో నమూనాలు పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్నా ఆలయాన్ని శృంగేరి పీఠాధిపతులు సలహాలు సూచనలతో అభివృద్ధి చేస్తున్నమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో గత సంవత్సరం నవంబర్ 20 రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారన్నారు. వేములవాడ పట్టణం, దేవాలయం కలిసి అభివృద్ధి జరగాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు.దానిలో భాగంగా ఇప్పటికే మూలభాగం నుండి రాజన్న ఆలయం వరకు రోడ్డు వెడల్పు పనులు ప్రారంభమయ్యాయన్నారు.రూ 76 కోట్లతో మొదటి విడతగా రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి అవుతుందన్నారు.ఈప్పటికె టెండర్లు పూర్తయి త్వరలోనే పనులు ప్రారంభం కాబోతున్నాయన్నారు. ఎవరికి ఎలాంటి అపోహాలు ఆందోళనలు ఉండకుండా ఆలయ నమూనాలను అందరికీ చూపెట్టడం జరిగిందన్నారు.ప్రధాన దేవాలయా పనులు వీలైనంత తొందరగా పూర్తి చేస్తామన్నారు.నిత్య అన్నదాన సత్రం, అభిషేక మండపం,కళ్యాణ మండపం, సత్యనారాయణ వ్రత మండపం, ఇతర మండపాలను నిర్మాణం చేస్తనన్నారు.ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తమన్నారు. ఆలయ పరిరక్షణ కమిటీ,భక్తుల నుంచి వచ్చిన సూచనలు సలహాలు తీసుకొని ముందుకు పోతమన్నారు.స్వామివారిని దర్శించుకునే భక్తులకు,వారి ఆర్జిత సేవల కోసం భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లు చేస్తున్నమన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర వరకు రాజన్న ఆలయంలో పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఫిబ్రవరి 15న మహాశివరాత్రి జాతర ఉన్న క్రమంలో పనులను వేగవంతంగా చేపిస్తామన్నారు.గత ప్రభుత్వంలో రాష్ట్ర బడ్జెట్ 3 లక్షల కోట్లు ఉండగా రాజన్న ఆలయానికి గత ముఖ్యమంత్రి ఏటా వంద కోట్లు ఇస్తానని రాజన్నకు శటగోపం పెట్టాడ న్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన క్రమంలో ఇప్పుడు కూడా రాష్ట్ర బడ్జెట్ 3 లక్షల కోట్లేనని కానీ రాజన్న ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సాధించడంతో బడ్జెట్ నిధులు కూడా మంజూరై కలెక్టర్ ఖాతాలో ఉన్నాయన్నారు. దఫల వారీగా నిధులు మంజూరు చేసుకుంటూ ఆలయంతో పాటు వేములవాడ పట్టణ అభివృద్ధి చేస్తామన్నారు.

## ఆలయ అభివృద్ధికి అడ్డురాం..

కోటిలింగాలు ముట్టకుండా అభివృద్ధి చేయాలి..
ఆలయంలోని దర్గాను తొలగించాలి..
భాజపా రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ. .

మంగళవారం నిర్వహించిన ఆలయ పవర్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఆలయ అభివృద్ధి నమూనాలను చూసిన పిదప మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తే ముందుగా పట్టణవాసులుగా మేము ఎంతో గర్వపడుతామన్నారు. కానీ ఆలయంలో గల కోటిలింగాలు జరపకుండా ఆలయ అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఆలయంలో గల దర్గాను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.పలు ప్రాంతాల్లో ఆలయాల బయట దర్గాలు ఉన్నాయని కానీ ఇక్కడ మాత్రం ఆలయ ప్రాకారంలో ఉండడం ఇబ్బందిగా ఉందన్నారు. ఇప్పుడు ఆలయా అభివృద్ధికి అవకాశం వచ్చిన క్రమంలో ఆ దర్గాను అక్కనుండి తొలగించి మరోచోట ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు.పవర్ ప్రజెంటేషన్ కార్యక్రమం అనంతరం స్వామివారి దర్శనం చేసుకున్నరు. అనంతరం అద్దాల మండపంలో వారికి ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం నిర్వహించగా ఆలయా ఈవో రాధాబాయి స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలను అంద జేశారు ఈ కార్యక్రమం లో భాజపా నాయ కులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.






## విదేశీ ఉపాధికు భరోసా గా టామ్ కామ్

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

9



## అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్లో ఘనంగా వినాయక వ్రత ఉత్సవం




**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 26 (జనంసాక్షి) :** విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు చాలా పవిత్రమని, ఆనందాన్ని కలిగిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు డాక్టర్ వి.వనజానరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో పండుగ వాతవరణాన్ని తలపించే విధంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ వినాయక వ్రత ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేసి అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తల్లిదండ్రుల ప్రేమకు ప్రతీక, సోదర భావానికి నిర్వచనం అయిన విఘ్నేశ్వరుడిని అన్నివేళల్లో పూజించడం చాలా శ్రేయస్కరమని, శుభఫలాలు ఇస్తాయని వారు అభిప్రాయపడ్డారు విఘ్నేశ్వరుడు ముల్లోకాలకు అధిపతి అని ఏ పూజ ప్రారంభించిన గాని గణపతి పూజ ప్రారంభంలో నిర్వహించడం, మొట్టమొదటగా ఆరాధించడం గణపతి విశిష్టతను మనకు తెలియజేస్తున్నదని వారు తెలిపారు. వినాయకుని జన్మదిమైన ఈ వేడుకలను ఆకాశమే హద్దుగా అన్నట్టుగా మన దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం చాలా శోభయమానంగా కుటుంబ సభ్యుల నడుమ నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని వారు చెప్పారు. తొమ్మిది రోజులపాటు స్వామివారి ఉత్సవాలు వివిధ రకాల పూజలతో స్వామివారిని కొలుస్తూ వివిధ రకాల ద్రవ్యాలతో సైతం స్వామివారిని పూజించడం గొప్ప విషయం అని వారు తెలిపారు.గణపతి నవరాత్రి ఉత్సవాలు రాగానే యువతలో ఒక రకమైనటువంటి ఉత్సాహం ఏర్పడుతుందని ముఖ్యంగా యువత వేడుకలను చాలా ఐక్యతతో ప్రేమ – భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని చెప్పారు. విద్యాసంస్థల్లో ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి గణేశుని చరిత్ర, నవరాత్రి ఉత్సవాల వైభవం నాటికలు చాలా ఆకట్టుకున్నాయని, ప్రాంగణాన్ని శోభయమానంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్జీ-2లో క్వార్టర్ల కౌన్సిలింగ్



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 26 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో సిఇఆర్ క్లబ్ నందు మంగళవారం గ్రూప్ -2 ఏఎల్పీ ఉద్యోగులలో ఇంతవరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, చేంజ్ అఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో 965 క్వార్టర్లకుగాను 76 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్‌కి 32 మంది హాజరైనారు. అందులో 16 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, డిజీఎం (పర్సనెల్) పి.అరవింద్ రావు, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, సీనియర్ ఎస్టేట్ అధికారి జె.సునీత, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం నలివెల్లి వేణుగోపాల్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్ క్లర్క్ మమతా, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజించి...పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 26 (జనంసాక్షి) :** పట్టణములో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ చౌరస్తాలో కాలనీ భక్తులకు 250 మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో నీటి కాలుష్యం పెరుగుతుందని, కాబట్టి మట్టి వినాయకులని పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, అలాగే హిందూ సంస్కృతిని కాపాడాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు,ఆకుల శశి కుమార్, కందుల నరహరి, ఆకుల కుమార్ గౌడ్, మారెపెల్లి శ్రీనివాస్, మహిళా నాయకురాలు మీనుగు మనోహర, ఐలవేని అనిల్ కుమార్, గంధం శంకర్, నాగేందర్, శ్రీరాముల వెంకటేశ్వర్లు, అంకం కుమార్, ముత్యాల బాలయ్య, ముదాం సత్తయ్య,సురేష్‌లు పాల్గొన్నారుఅభయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం ఉచిత మట్టి గణపతులను పంపిణీ చేశారు. మంగళవారం ఓల్డ్‌షిర్కే రోడ్డులో గల గణపతి ఆలయ ప్రాంగణ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఓటుజీఎం మాలోతు రాముడు హాజరై ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ చైర్మన్ వెల్ది కవిత ఆనంతరాములు వెంకన్న, రవీందర్, ప్రకాష్, మూర్తి, అన్నపూర్ణ, రమలు పాల్గొన్నారు.

# నేతన్నల మనసును తాకిన కేకే మహేందర్ రెడ్డి ప్రసంగం



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 26 (జనంసాక్షి).** సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కే.కే .మహేందర్ రెడ్డి సిరిసిల్ల నేతన్నల మనసును తాకారు. మంగ ళవారం "త్రిఫ్ట" లబ్ధిదా రులకు చెక్కుల పంపిణీ సంద ర్భంగా కే.కే .మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకా రంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారాలు శాశ్వతంగా పరిష్కరించి ప్రయత్నం జరుగుతోందని అన్నారు. గతంలో నేత కార్మికుల గురించి ప్రగల్బాలు పలికిన కల్వకుంట్ల తారక రామారావు ఓవైపు పద్మశాలీలకు మార్కండేయ కండువాతో పాటు బిఆర్ఎస్ కండువాను కప్పి తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయాలు పరిశ్రమ అభివృద్ధిని వేరువేరుగా చూస్తుందని పరిశ్రమ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. తన ప్రసంగా నిండా పరిశ్రమ గురించి ప్రస్తావించి నేత పరిశ్రమలోని అన్ని వర్గాల గురించి ప్రస్తావించడం పై సిరిసిల్ల నేతన్నల్లో సంతోషం నెలకొంది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణనాధుల పంపిణీ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎనిమిదవ కాలనీలో ఉచితంగా మట్టి గణనాథులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మట్టి విగ్రహ విగ్రహాలనే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సత్య సాయి సేవ సమితి అధ్యక్షులు నూక రమేష్, సదాశివ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

**ఆర్మూర్ ఆగస్టు 26 ( జనంసాక్షి):**పర్యావరణానికి హాని కలిగించే వినాయకుడి విగ్రహాల కంటే, పర్యావరణానికి మేలు కలిగే మట్టితో తయా రుచేసిన గణపతి విగ్రహాలను పూజించాలని కాంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ గంగారెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ కాంతి హై స్కూల్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు మట్టి గణపతుల ప్రతిమలను త ̆యారు చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో పర్యావరణానికి కలిగే నష్టాలను, మొక్కల విశిష్టతను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు,ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు వివిధ ఆకారాలలో వినాయకుని ప్రతిమలు తయారుచేసి, మొక్కలు నాటి విజయవంతం చేశారు.

ఆడబిడ్డలకు అదిరిపోయే సిరిసిల్ల నేతన్నల చీర

## ఆవిష్కరించిన మంత్రులు

సిరిసిల్ల నేత కార్మికులకు "ప్రతిభ"కు ప్రశంసలు



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 26 (జనంసాక్షి).** సిరిసిల్ల నేత కార్మికుల కళ ను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రశంసలతో ముంచెత్తారు. మంగళ వారం సిరిసిల్లలో త్రిఫ్ట్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ సందర్భంగా సిరిసిల్ల నేత కార్మికులు తయారుచేసిన చీరను పరిశీలించి చూపించారు. సభ వేదిక పైనుంచి చూపిస్తూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గతంలో 350 రూపాయలు లోపు బతుకమ్మ చీరల పేరుతో ఏం జరిగిందో అందరికీ తెలుసని కానీ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో 450 రూపాయల ఖరీదు చేసే నాణ్యమైన విలువైన చీరలను అందిస్తూ కార్మికులకు ఉపాధి కల్పిస్తు ందని తెలిపారు. చీరలు చూడచక్కగా ఉన్నాయని అన్నారు. సిరిసిల్ల కార్మికుల ప్రతిభను చూసి ప్రశంసించి అభినందించారు.

బోధన్ డివిజన్ రెవెన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో

## మట్టి వినాయకులను పంపిణీ చేసిన సబ్ కలెక్టర్



బోధన్, ఆగస్టు 26 ( జనంసాక్షి ) : బోధన్ డివిజన్ రెవెన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో మట్టి వినాయకులను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో మాట్లాడుతూ, మట్టి వినాయకులను ప్రతిష్టించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఉద్యోగులు కృషి చేయడం అభినందనీ య మన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ తహశీల్దార్ విఠల్, సాలూర తహశీల్దార్ శశిభూషణ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# గణపతి మట్టి విగ్రహాలను చేస్తున్న చిన్నారులు

## ముందస్తుగా పాఠశాలలో గణపతి వేడుకలు




**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 26 (జనంసాక్షి) :** పట్టణములోని బచపన్ పాఠశాలలో చిన్నారులు గణపతి పత్రిమలను చేసి పోషకులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లావణ్యశ్రీధర్ ఆదేశాల మేరకు మంగళవారం పాఠశాలలో చిన్నారులు, ఉపాధ్యాయులు కలిసి చిన్న విగ్రహాలను తయారుచేసి పంపిణీ చేశారు. ఆనంతరం గణపతి విగ్రహానికి పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుధారాణి మాట్లాడుతూ పర్యావరణ కలుషిత కాకుండా మట్టి విగ్రహాలనే పూజించాలని స్థానిక ప్రజలకు సూచించారు. అలాగే రంగు రంగుల విగ్రహాలను వాడితే పర్యావరణంలో ఎంతో నష్టం వాటిల్లుతుందన్నారు. కాబట్టి గణపతి నవరాత్రి ఉత్సవాలను మట్టి వినాయకులను నెలకొల్పిన తొమ్మిది రోజులపాటు పూజించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నసీమా బేగం, కావ్య, శృతి, సంది స్రవంతి, మమత, వాసీమా, శైలజ, లతాశ్రీ, హారిక, అనుషా, మాధవి, సంధ్యా, పీఈటీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత అద్భుత విజయం..తెలంగాణకే కాక దేశానికి గర్వకారణం

## ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** చికిత అద్భుత విజయం తెలంగాణకే కాక భారత దేశానికి గర్వకారణం అని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భారతదేశ యువ ఆర్చర్ చికిత తనిపర్తి ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్షిప్ అండర్ - 21 ప్రపంచ టైటిల్‌ను గెలుచుకున్న తొలి భారతీయ మహిళా కాంపౌండ్ ఆర్చర్‌గా చరిత్ర సృష్టించిందన్నారు. ఆమె అద్భుతమైన విజయం తెలంగాణకు గర్వకారణమే కాకుండా, భారత యువత ప్రతిభ, అంకితభావం, పట్టుదలకు ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ అని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తాన్‌పూర్ గ్రామం నుండి వచ్చిన చికిత.. కృషి, దార్శనికతతో ప్రపంచ వేదిక మనకు అందుబాటులో ఉందని చూపించిందన్నారు. ఆమెకు తన హృదయపూర్వక అభినందనలు. తెలియజేశారు. రాబోయే సంవత్సరాల్లో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# తహసీల్దార్‌కు మెమోరాండం అందజేసిన బీజేపీ నాయకులు



**సుల్తానాబాద్,ఆగస్టు 26(జనంసాక్షి)** : మంగళవారం భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని సుల్తానాబాద్ తహసీల్దార్ కు భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు కడారి అశోక్ రావు మాట్లాడుతూ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులకి కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకి, వారి అనుచరులకు కేటాయించి అర్హులైన వారికీ అన్యాయం చేసారని తెలిపారు.బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ లలో పాలక వర్గాలు లేక గ్రామాలలో ప్రజలు తాగునీటి సమస్యతో, పారిశుధ్య లేమితో అనేక రకాల మౌలిక సదుపాయలు అభివృద్ధి పనులకు దూరమై ఎక్కడవేసిన చెత్త అక్కడే ఉండి, వర్షకాలం కావడం వల్ల గుంతలలో నీరు నిలవడం వల్ల దోమలు కుట్టి ప్రజలు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి రోగాల బారినపడి ఆసుపత్రుల పాలు అవుతున్నారని తెలిపారు, కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సొదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి, కామని రాజేంద్రప్రసాద్,లంక శంకర్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, వేగోళం సదయ్య, వేగోళం శ్రీనివాస్, మల్కా భాగ్యలక్ష్మి, పసేడ్ల రాజు, శేఖర్ మాస్టర్,పెరక రమేష్, దొంగల శ్రీనివాస్ రెడ్డి, చిట్టవేణి సదయ్య, గుడ్ల వెంకటేష్, భూసారపు సంపత్, పల్లె తిరుపతి,నారగోని సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి విగ్రహాలనే వాడాలి




**సుల్తానాబాద్,ఆగస్టు 26(జనంసాక్షి)** : వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ, మట్టి గణపతిని పూజించడం వలన పర్యావరణాన్ని పరిరక్షించడమే కాకుండా, పంచభూతాల ఆరాధన, ప్రకృతితో అనుబంధం, మానసిక ప్రశాంతత వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. మట్టి విగ్రహం పర్యావరణహితమైనదని, రంగులు, రసాయనాలు లేనిది, నీటిలో సహజంగా కరిగిపోతుంది, నీటి వనరులకు హాని కలిగించదు. ఇది ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే కాలుష్యాన్ని నివారి స్తుంది. పట్టణ ప్రజలు మట్టి విగ్రహాలనే ఉపయోగించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మునిసిపల్ మేనేజర్ అలీమొద్దీన్, ఏఈరాజ్ కుమార్ ,మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# జ్ఞాన ప్రకాశ్ రెడ్డిని బిఆర్ఎస్ లోకి ఆహ్వానించిన గంప గోవర్ధన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 జనం సాక్షి**సామాజిక ప్రజా సేవకులు జ్ఞాన ప్రకాష్ రెడ్డిని టిఆర్ఎస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన కామారెడ్డి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి ఇంచార్జ్ గంప గోవర్ధన్.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గంప గోవర్ధన్ నివాసం వద్ద భిక్నూర్ మండల కేంద్రానికి చెందిన సామాజిక ప్రజ సేవకులు జ్ఞాన ప్రకాష్ రెడ్డిని మరియు 25 మందికి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి ఇన్చార్జ్ గంప గోవర్ధన్ ఆహ్వానిచారు. అంతరం గంప గోవర్ధన్ మాట్లాడుతూ బిక్నూర్ లో జ్ఞాన ప్రకాష్ రెడ్డి తన సొంత నిధులతో బస్టాండ్ ని అభివృద్ధి పరిచారు బిక్నూర్ గ్రామలో రెండు ఎస్సీ కాలనీలో 25 సీసీ కెమెరాలు బిగించి దొంగతనం నుంచి విముక్తి కలిగించారని అన్నారు. జ్ఞాన ప్రకాష్ రెడ్డి గారు బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ పాలన తెలంగాణకు శ్రీరామరక్ష అని నమ్మి బిఆర్ఎస్ పార్టీలోకి రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. రాష్ట్రంలో అధికారం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6:00 అమల్లో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు ప్రకటించడంలో పాస్ అయ్యారని హామీలు అమలు చేయడంలో ఫెయిల్ అయ్యారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రైతులకు యూరియా అందక సొసైటీల వద్ద చెప్పులను లైన్లో పెట్టి యూరియా కోసం పడిగాపులుకాస్తున్న విషయాలు మనందరికీ తెలుసని అన్నారు. ఇప్పటికైనా రైతులకు కావాల్సిన యూరిన్ వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చినటువంటి తులం బంగారం మహిళలకు 2500రూ అదేవిధంగా వృద్ధులకు బీడీ కార్మికులకు 4000 పించెను ఇవ్వకుండా నిర్లక్ష్య చేయడం సిగ్గుచేటని అన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో వచ్చిన 6 గ్యారంటీల అమలు కోసం రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజలను చైతన్యవంతం చేసి పోరాటలను ఉధృతం చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీలో చేరిన జ్ఞాన ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటే కేసీఆర్ అని అందుకే వారి నాయకత్వంలో పనిచేయడం కోసం మరియు కామారెడ్డి నియోజవర్గం కూడా అభివృద్ధి చేయడంలో మాజిక శాసనసభ్యులు గంప గోవర్ధన్ కృషి మరువలేనిదని తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీలో కేసీఆర్,గంప గోవర్ధన్ నాయకత్వంలో పనిచేయడానికి బిఆర్ఎస్ పార్టీలో చేరానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు అందే మహేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు బోండ్ల రామచంద్రం మల్లేశం మాజీ సర్పంచ్ తునికి వేణు మరియు మండల ముఖ్య నాయకులు తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కోదాటి సాయి కిరణ్

## బొల్లం గోపి కుటుంబానికి 5,000 ఆర్థిక సహాయం అందజేత



**సుల్తానాబాద్,ఆగస్టు 26(జనంసాక్షి)** : సమాజ సేవలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి ఆదర్శంగా నిలుస్తూ తన మానవత్వాన్ని చాటుకున్నాడు కోదాటి సాయికిరణ్! వివరాలలోకి వెళితే మండలంలోని రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన బొల్లం గోపి కుటుంబానికి మంగళవారం ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి సమాజ సేవలో భాగంగా తన సేవ దృక్పథాన్ని మానవత్వాన్ని చాటుకున్నాడు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని కోదాటి సాయికిరణ్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిరుపేదలను ఆదుకోవడంలో ఉన్నటువంటి సేవా భావంవేరే లేదని తెలిపారు.

# సేవా దృక్పథాన్ని చాటిచెప్పిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్



**సుల్తానాబాద్,ఆగస్టు 26(జనంసాక్షి)** : సేవా భావాన్ని మరొకసారి చాటి చెప్పి, సహాయం చేయడంలో తనకు సాటి ఎవరూ లేరని ఆదర్శంగా నిలుస్తున్నారు తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్! వివరాలలోకి వెళితే సుల్తానాబాద్ మున్సిపల్ స్వప్న కాలనీకి చెందిన హైదర్ కూతురు వివాహం సోమవారం జరగగా, తన తండ్రి కీర్తిశేషులు ఆగయ్యకు హైదర్ క్లాస్మేట్ అవడంతో తన కూతురుకు ఏ విధంగానైనా సహాయం చేయాలన్న తలంపుతో ఆడ కూతురు కావడంతో తాళ్లపల్లి మనోజ్ గౌడ్ పదివేల రూపాయల విలువ చేసే బోళ్ల సామాగ్రిని తన నివాసమైన స్వప్న కాలనీకి వెళ్లి అందజేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇలా ఎంతోమంది నిరుపేదలకు ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తూ తన సేవ దృక్పథాన్ని చాటి చెప్పడంలో ముందుంటాడన్నది జగమెరిగిన సత్యం. ఏమి లేకున్నా ఆర్థిక సహాయం అందజేస్తూ అందరికీ తన ఆర్థిక ఆప్యాయతను పంచడం తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కే సాధ్యమని పలువురు ప్రశంసిస్తున్నారు.

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**సుల్తానాబాద్,ఆగస్టు 26(జనంసాక్షి)** : హైదరాబాద్, కూకట్ పల్లి బార్ అసోసియేషన్ న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ న్యాయవాది శ్రీకాంత్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని. సంబంధిత వ్యక్తుల పై వెంటనే కేసు నమోదు చేసి చర్య తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వము వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పకడ్బందీగా రూపొందించి న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం వెంటనే రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు పబ్బతి లక్ష్మీకాంత రెడ్డి, ఆవుల లక్ష్మీరాజం, ఆలూరి శ్రీనివాసరావు, మాదూరి ఆంజనేయులు, నల్లవెల్లి తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# వాలీబాల్ లో విద్యార్థిని అత్యంత ప్రతిభ



**సుల్తానాబాద్,ఆగస్టు26 (జనంసాక్షి)** : మం డలంలోని గర్రెపల్లి సాం ఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థిని వాలీబాల్ పోటీ లో అత్యంత ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ గిరిజ తెలిపారు. మండల ఎస్ జి ఎఫ్ అండర్, 17 పోటీ లలో ప్రతిభ కనబరచడ ంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గిరిజ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ మంజుల, సృజన, స్వప్న, అంజలి పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల పంపిణీ

**సుల్తానాబాద్,ఆగస్టు 26(జనంసాక్షి)** : వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మట్టి వినాయకులనే పూజించాలని యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ కోరారు. మంగళవారం గాంధీ నగర్ లో ఉచితంగా మట్టి విగ్రహాల ను పంపిణీ చేశారు.అంతేకాకుండా మండలంలోని గట్టపల్లి గ్రామంలో ఆరే సతీష్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీపీ ఎదుట 28 మంది బైండోవర్



నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 26 (జనం సాక్షి) : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో ఉన్న 28 మందిని బైండోవర్ చేశారు. ఈమేరకు అదనపు మేజిస్ట్రేట్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఎదుట మంగళవారం బైండోవర్ నిర్వహించారు.గణేష్ చవితి, మిలాద్-ఉన్-నబీ, దుర్గామాత ఉత్సవం సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డీజే ఆపరేటర్లు, డీజే యజమానులు, ట్రబుల్ మాంగర్స్, నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ పరిధిలో వివిధ స్టేషన్లలో ఆయా నేరాలపై కేసులు నమోదైన వారికి ఆర్నెల్లపాటు సత్ప్రవర్తన నిమిత్తం బైండోవర్ చేశారు. డీజే యజమానులకు రూ.2 లక్షలు, ట్రబుల్ మాంగర్స్కు రూ. లక్ష, డీజే ఆపరేటర్లకు రూ.50వేలు సొంత పూచీకత్తుపై సీపీ ఎదుట బైండోవర్ చేశారు. పూచీకత్తు సమయంలో మళ్లీ నేరాలకు పాల్పడితే జమ చేసిన మొత్తం రద్దుతో పాటు శిక్షలు విధిస్తామని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా గత నాలుగైదు రోజుల క్రితం కూడా 13 మందిని సీపీ ఎదుట బైండోవర్ చేశారు.

# నూతన కార్యవర్గ ఏర్పాటు



**కమ్మర్పల్లి26ఆగస్ట్(జనంసాక్షి)** మండల కేంద్రంలో మంగళవారం రోజున పద్మశాలి ఫంక్షన్ హాల్ లో ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా లుక్క గంగాధర్,అధ్యక్షులు వంగరీ రవీందర్,ఉపాధ్యక్షులు పద్మ వినాయక్,సారా ప్రవీణ్,ప్రధాన కార్యదర్శి పసుపుల లింగ మూర్తి,కోశాధికారి పోడేటి నర్సయ్య,ప్రచార కార్యదర్శి ఎండి.అమీర్,సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల అజయ్,ఈసీ మెంబర్ పవన్,మామిడి అన్వేష్,సలహాదారులు పోతుగంటి శ్రీకాంత్,క్యాతం సంపత్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ వీడియో గ్రాఫర్స్ యూనియన్ అభివృద్ధి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

## సాలూర పాఠశాలలో మాదిరి ఎలక్షన్ నిర్వహణ



**బోధన్, ఆగస్టు 26 ( జనంసాక్షి ) :** ప్రజాస్వామ్య భారత దేశంలో ఏ విధంగా అయితే ఎలక్షన్ నిర్వహిస్తారో అదే మాదిరిగా సాలూర పాఠశాలలో కూడా ఎలక్షన్ నిర్వహించారు. ఈ ఎలక్షన్ లో భాగంగా పాఠశాల బాయ్స్ రిప్రజెంటేటివ్ మరియు గర్ల్స్ రేప్రజెంటేటివ్ స్పోర్ట్స్ రిప్రజెంటేటివ్ మరియు క్లాస్ రిప్రజెంటేటివ్ లను ప్రత్యక్ష ఎన్నికల పద్ధతి ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎలక్షన్ లో విద్యార్థులు తమ ఓటు ద్వారా తమ యొక్క ప్రతినిధిని ఎన్నుకోవడం జరిగింది. హెూరాహెూరీగా జరిగిన పోటీలలో ప్రత్యర్థులందరూ స్వల్ప తేడాతో గెలుపోందడం జరిగింది. పాఠశాల బాయ్స్ రిప్రంజెంటేటివ్ గంటే మన్మథ్, మరియు గర్ల్స్ రిప్రంజెంటేటివ్ మాదాసు సాయికృతి, స్పోర్ట్స్ రిప్రంజెంటేటివ్ సరిడె నందిని.. ప్రత్యక్ష ఎన్నికల ద్వారా గెలుపొందారు ఈ ఎలక్షన్ నిర్వహణలో చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ గా శ్రీమతి రాజీమంజుష ,విజయ్ కుమార్ రిటర్నింగ్ అధికారిగా రాజ్ కుమార్, లక్ష్మీ, ఎలక్షన్ సిబ్బందిగా స్వామి, అరుణ్ కుమార్, అబ్బయ్య, సంతోష్ కుమార్ యాదవ్, గంధపు సాయిలు, జ్యోత్స్న విజయలక్ష్మి, విఠల్ కాంబ్లే, ప్రత్యేక పరిశీలకులుగా సంగీతరావు, స్వర్ణ, వ్యవహరించారు కార్యక్రమంలో వనజ, సాయిలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## సదాశివ నగర్ మండలంలోని టిఎల్ఎం మేలా

సదాశివనగర్ ఆగస్ట్ 26 (జనం సాక్షి )మండల కేంద్రంలోని టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఎంఈఓ కె యూసఫ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిధ యూనియన్ నాయకులు రాజిరెడ్డి, లింగం వివిధ ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. టిఎల్ఎం గురించి ఒక్క రోజు ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం

**మంథని, (జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ ను సన్మానించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈరోజు చాలా ప్రత్యేకమైన సందర్భం అలాగే మహిళ అంటే కేవలం ఒక గృహిణి కాదు, ఒక తల్లి, ఒక సోదరి, ఒక ఉపాధ్యాయురాలు, డాక్టర్, ఒక నాయకురాలుగా ,వివిధ హెూదాలలో సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపారమైనది. కానీ చరిత్రలో చాలాకాలం పాటు మహిళలు వివక్షను ఎదుర్కొన్నారు. వారికి విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో పాల్గొనే అవకాశాలు తక్కువగా ఉండేవి.ఈ పరిస్థితిని మార్చడానికి ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరిగాయి. అందువల్లే నేడు మహిళలు అన్ని రంగాల్లో అద్భుతమైన విజయాలు సాధిస్తున్నారని అన్నారు. శాస్త్రం, క్రీడలు, రాజకీయాలు, సాహిత్యం%ొ% ప్రతి చోట మహిళల ప్రతిభ వెలుగొందుతోంది కానీ ఇంకా సమాజంలో అసమానత్వం పూర్తిగా తొలగిపోలేదు ప్రతి ఒక్కరు




మహిళలకు గౌరవం ఇవ్వాలి, సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి, ఎల్ సిఎఫ్ కో ఆర్డినేటర్ మొల్మురి శ్రీనివాస్,క్లబ్ డైరెక్టర్ లు గంట వెంకటరమణ రెడ్డి, కాటం సత్యం, క్లబ్ సభ్యులు అసం తిరుపతి, రాజయ్య, దొంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం సూరయ్యపల్లి గ్రామ మాజీ వార్డు సభ్యులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరేళ్ళి కిరణ్ గౌడ్, ఆరేళ్లి వరుణ్ గౌడ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మంథని కరుణకృష్ణ, యూత్ కాంగ్రెస్ మంథని మండల మాజీ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరేళ్ళి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ.. మన సంస్కృతిలో ఎంతో ముఖ్యమైన గణేశ్ చతుర్థి పండుగ సందర్భంగా, పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాలతో, మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఇంటిలో పండుగ జరుపుకుంటూనే మన పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటి కాలుష్యానికి దారితీస్తాయి.. కానీ మట్టి గణపతులు పర్యావరణానికి హాని చేయవు ఇవి నీటిలో కలిసిపోయి భూమికి సారం అందిస్తాయి,అందుకే అందరూ మట్టి గణపతులను ఉపయోగించి పండుగను ఆనందంగా, జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని రాబోయే రోజుల్లో కూడా ఇట్టి కార్యమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్, గ్రామశాఖ అధ్యక్షుడు రేపాక శ్రీనివాస్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్ల నాగరాజ్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు చంద్రు విజయ్ మాజీ వార్డు సభ్యులు ఎరుకల సురేష్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రావుల నాగేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంజర్ల గట్టయ్య కోరబోయిన కృష్ణ జంజర్ల రాజు చెరుకు తోట రమేష్ తాటి కంటి రామక్క యూత్ కాంగ్రెస్ నాయకులు జంజర్ల అమరేందర్, జంజర్ల సుదర్శన్, ఇల్లుటం శివకృష్ణ, సుధాకర్ సుంకరీ శ్రీనివాస్ రాజు, గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులు దేశానికి ఆదర్శం



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 26 (జనం సాక్షి)** సమాజంలో అసమాన తలను తొలగించాలన్న ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి పూలే దంపతులు విద్యనందించారని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్లలోని జిల్లా గ్రంథాలయం ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహావిష్కరణ గ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహాసభలో ఆయన మాట్లాడుతూ అసమానతలు లేకుండా చూడాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల్లో విద్య లేకపోవడం వల్ల జరుగుతున్న వెట్టి చాకిరిని గమనించి పేదల్లో ఉన్నతమైన విద్యను వికాసాన్ని అందించినట్లయితే ఈ సమాజంలో ఉన్నతమైన స్థితికి ఎదుగుతారన్న ముందుచూపు ఆలోచనతో ఆనాడు మహాత్మ జ్యోతిరావు పూలే నిర్బంధాలు ఎదురైనా ప్రతి ఒక్కరికి విద్యను అందించారని తెలిపారు. ఆయన సతీమణి అయిన సావిత్రిబాయి పూలే కు ఓనమాలు దిద్దించి మహిళలకు బోధించారని ఆమె మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా ఉన్నతమైన స్థితికి ఎదిగారని వాళ్లు దేశానికే ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేకే మహేందర్ రెడ్డి, చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య,, నాగుల సత్యనారాయణ గౌడ్, ఆకునూరి బాలరాజు కత్తెర దేవదాస్, పరుష హనుమాండ్లు, కరుణాల భద్రాచలం,కొట్టిపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులనే పూజించాలి : డీఎల్పీఓ



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 26 (జనంసాక్షి):** వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని డీఎల్పీఓ సత్యనారాయణ రెడ్డి సూచించారు. మంగళవారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక అధికారులు, నాయకులతో కలిసి మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కృత్రిమ రసాయనాలు, పదార్థాలతో తయారు చేసిన గణపతుల వల్ల పర్యావరణ కాలుష్యం కలుగుతుందని, మట్టి గణపతిలను పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్రెడ్డి, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

# న్యాయవాదుల విధుల బహిష్కరణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (జనం సాక్షి)హైదరాబాద్ లోని కూకట్ పల్లి కోర్ట్ పరిధిలో విధులలో భాగంగా కాక్షిదారులతో పాటు న్యాయవాది అయినా తన్నీరు శ్రీకాంత్, కోర్ట్ బెలిఫ్ సివిల్ కేసులో కోర్ట్ వారంట్ ను అమలు పరచడానికి వెళ్లడం జరిగింది. వృత్తిలో భాగంగా వారంట్ అమలు కొరకు వెళ్లిన న్యాయవాది పై కొంతమంది అరాచకవాదులు దాడి చేశారు.ఇట్టి సంఘటనను ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ పిలుపు మేరకు అట్టి సంఘటన ను తీవ్రంగా ఖండిస్తు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్ విధులను బహిష్కరించాలని పిలుపు ఇవ్వడం జరిగింది. కావున దీంట్లో భాగంగా కామారెడ్డి జిల్లా కోర్ట్ లో కూడా విధులను న్యాయవాదులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ మాట్లాడుతూ ఈ సంఘటన తీవ్రంగా ఖండిస్తూ నిన్న న్యాయవాది అయినటువంటి శ్రీకాంత్ పై జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి వారిని శిక్షించాలని, రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇలాంటి సంఘటనలు అయినప్పటికీ కూడా ప్రభుత్వాలు స్పందించకపోవడం విచారకరం అని అన్నారు. చట్ట పరిధిలో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులు ఎల్లప్పుడూ కాక్షిదారులకు అండగా నిలుస్తూ న్యాయం కొరకు పోరాడుతున్న అందరికీ ప్రజలు కూడా అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బండారి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మురళి సీనియర్ న్యాయవాదులు క్యాతం సిద్దిరా ములు, జగన్నాథం,శంకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, అమృతరావు, ముకేమ్,జడల రజనీకాంత్, శ్రీను, నారాయణ బత్తుల,వేణు నంగునూరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుని వ్యాఖ్యలకు భగ్గుమన్న జమ్మికుంట బిజెపి శ్రేణులు



జమ్మి కుంట, ఆగస్టు 26 (జనం సాక్షి): జమ్మికుంట పట్టణ లోని గాంధీ చౌరస్తాలో బిజె పి అధ్యక్షుడు కొల కాని రాజు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ లో నిర్వహించిన జనహిత పాదయాత్రలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ దొంగ ఓట్లతో గెలిచారని అనడం తన అవివేకానికి నిదర్శనం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్ల ద్వారానే అధికా రంలోకి వచ్చిందా అని దానికి మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఎంపీ బండి సంజయ్ దొంగ ఓట్లతో గెలిచారని తప్పుడు వ్యాఖ్యలు చేసినం దుకు కరీంనగర్ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో కైలాసకోటి గణేష్, మురికి మహేష్, ఊదుగుల మహేందర్, దొంతరవేన రమేష్, పల్లపు రవి, బచ్చు శివన్న, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, మోదం రాజు, రాచపల్లి ప్రశాంత్, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, రామస్వామి,గట్టు రాకేశ్, ఆకుల పోచయ్య, శంకర్, సిరియాల విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండప నిర్వాహకులు నిబంధనలను పాటించాలి
## గోదావరిఖని ఏసిపి మడత రమేష్





మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని రుషికా ఫంక్షన్ హాల్ లో మంథని సిఐ రాజు గౌడ్ ఆధ్వర్యంలో గణేశ్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండపం నిర్వాకులు పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్లైన్లో అనుమతి పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్, విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు. డీజే లకు అస్సలు అనుమతి లేదు . రాత్రి 10 గంటల తర్వాత మైక్ వాడొద్దన్నారు. మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలి. గణేష్ మండపాల వద్ద చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదు. వ్యక్తుల కదలికలు పోలీసులకు తెలియజేయాలి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేసి కేసుల్లో ఇరుక్కోవద్దని ఏసీపీ హెచ్చరించారు. గణపతి మండప నిర్వాహకులు ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి అని పోలీసు వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీవో సురేష్, ఎమ్మార్వో కుమారస్వామి, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఎస్ఐలు రమేష్, నరేష్ , మండప నిర్వాహకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యజమాన్య కమిటీ ఎన్నిక



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (జనం సాక్షి) కామారెడ్డిలో తెలంగాణ యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. టేక్రియాల్ కు సమీపంలో గల పర్ణిక ప్యాలెస్ లో మంగళవారం తెలంగాణ యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాల యాజమాన్య కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఉన్న అన్ని ప్రైవేట్ కళాశాల నుండి మేనేజ్మెంట్ కరస్పాండెంట్స్ రావడం జరిగింది. ఇందులో భాగంగా అధ్యక్షులు గా ఆర్కే గ్రూప్ ఆఫ్ కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కేర్ కళాశాల నిజామాబాద్ అనే వ్యక్తిని కార్యదర్శిగా, కేర్ కళాశాల ఎన్ సుధాకర్, కేర్ కళాశాల నిజామాబాద్, కోశాధికారిగా శ్రీనివాస్ రాజ్, బోధన్ ఉపాధ్యక్షులుగా అరుణ్ కుమార్, డిచ్ పల్లి,హకీమ్, అసోసియేట్ అధ్యక్షులుగా సంజీవరెడ్డి ఆర్మూర్, జాయింట్ సెక్రెటరీగా రాజేశ్వరరావు, కామారెడ్డి నవీన్ కుమార్ ఆర్మూర్,స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గురువెందర్ రెడ్డి కామారెడ్డి, హరి ప్రసాద్ నిజామాబాద్ ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు ఏం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ నామీద నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెల్యజేస్తూ రాబోయే కాలంలో ప్రైవేట్ కళాశాల యొక్క సమస్యల పైన ఎల్లవేళలా పరిష్కరించడానికి తోడ్పడతానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు హరిస్మరణ్ రెడ్డి, మారయ్య గౌడ్ ,శంకర్, సూర్య ప్రకాష్, సృజన్ రెడ్డి, బాలాజీ రావు, ప్రతాప్ రెడ్డి,గిరి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి మహా గణపతి
## అవగాహన కల్పిస్తున్న ఆదర్శ పాఠశాల విద్యార్థులు




సదాశివనగర్ ఆగస్టు 26 (జనం సాక్షి) అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే వినాయక చవితి పండుగను పర్యావరణానికి మేలు చేసే విధంగా నిర్వహించాలని సదాశివనగర్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కె. రాజారెడ్డి తెలిపారు. వినాయక చవితి సందర్భంగా మంగళవారం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు మట్టిని సేకరించి గణపతి ప్రతిమలను తయారు చేశారు. .పర్యావరణ పరిరక్షణ పై సందేశం ఇవ్వడానికి మట్టి గణపతులను తయారు చేసి అవగాహన కల్పించారు. మట్టి గణపతి మహాగణపతి అంటూ నినాదాలు చేసిన విద్యార్థులు వినాయకుడి కి భక్తిశ్రద్ధలతో మొక్కారు. హానికరమైన పిఒపితో తయారుచేసిన గణపతులను కాకుండా మట్టి గణపతులను తయారు చేయడం ద్వారా పర్యావరణానికి అనుకూలంగా ఉండడంతో పాటు నీటిలో సులభంగా కరుగుతాయని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పి జి టి ఉపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,నవీద్, స్వరూప, అనిత, సంగీత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాలి-సీఐ పులి వెంకట్



శంకరపట్నం, ఆగస్టు 26 (జనంసాక్షి):శంకరపట్నం మండల కేంద్రంలోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో కేశవపట్నం ఎస్సై శేఖర్ ఆధ్వర్యంలో మంగళవారము వివిధ గ్రామాల వినాయక మండపాల నిర్వాహకులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ రురల్ సిఐ పులి వెంకట్ హాజరయ్యి మండప నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. శాంతియుత వాతావరణంలో వినాయక మండపాల నిర్వహణ చూసుకోవాలని భక్తి శ్రద్ధలతో పండగ నిర్వహించుకోవాలని, జాగ్రత్తలు సూచనలు చేసారు. విద్యుత్ కనెక్షన్ల కు అధికారుల అనుమతి తప్పనిసరి, మండపాల నిర్మాణ పనులు నిపుణుల కే అప్పగించాలి. రోడ్లు పూర్తిగా బ్లాక్ చేయరాదు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. డీజేల కు నిషేధం, రాత్రి 10 గంటల తర్వాత మైక్ వాడరాదు. మైక్ సౌండ్ లెవెల్స్ ప్రభుత్వ నిబంధనలలోపే ఉండాలి. సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు తప్పనిసరి. వర్షాలను దృష్టిలో ఉంచుకొని మండపాలు నిర్మించాలి. భక్తుల తాకిడికి తగ్గట్టుగా క్యూలైన్లు, వాలంటీర్ల ను ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ సమస్యలు రాకుండా వాహన పార్కింగ్ కు ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయాలి. పాయింట్ బుక్ లో నిర్వాహక కమిటీ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి. అనుమానాస్పద కదలికలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. విగ్రహ నిమజ్జనం ప్రభుత్వం సూచించిన అధికారిక స్థలాల్లో నే జరగాలి. అగ్నిప్రమాదాల కు దారి తీసే వస్తువులను మండపాల వద్ద ఉంచరాదు. విద్యుత్ వైర్లను పిల్లలకు అందకుండా సేఫ్ గా అమర్చాలి. వాలంటీర్లకు ఐడీ కార్డులు తప్పనిసరిగా ఉండాలి రాత్రిపూట కూడా వాలంటీర్లు విధుల్లో ఉండాలి. తనిఖీ చేసిన తర్వాతే భక్తులను మండపాల్లో కి అనుమతించాలి. మండపాల్లో టపాకాయలు, మందుగుండు సామగ్రి ఉంచరాదు. ఎమర్జెన్సీ లైట్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. జనరేటర్ వాడితే, ఇంధనాన్ని మండపానికి దూరంగా నిల్వ చేయాలి. సాంస్కృతిక కార్యక్రమాల్లో భక్తులకు తగిన సౌకర్యాలుకల్పించలని సూచించారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న సమయాల్లో విగ్రహాలు తరలించరాదు. రద్దీ తక్కువగా ఉన్న సమయంలోనే తరలించాలి. భారీ విగ్రహాలను చిన్న వాహనాల్లో తరలించరాదు. నిపుణులైన డ్రైవర్లను మాత్రమే నియమించాలి. విద్యుత్ వైర్ల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. భారీ విగ్రహాల తరలింపులో క్రేన్ల ను వినియోగించాలి. పిల్లలను విగ్రహాల తరలింపుకు తీసుకెళ్లరాదు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలా వినాయక మండపాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## గతంలో చేసిన అభివృద్ధి గడపగడపకు చెప్పాలి



**ముస్తాబాద్ ఆగస్టు 26 ( జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్ర ంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి ఆధ్వర్య ంలో విలేకరుల సమావేశం నిర్వహించారు, స్థానిక సంస్థల ఎన్నికల గురించి బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లి రామ్మోహన్ మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చూపెట్టాలి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలి గతంలో చేసినటువంటి అభివృద్ధి గురించి వివరించాలి పార్టీ గుర్తించినటువంటి వ్యక్తిని గెలిపించు కోవాలి ఒక కుటుంబ సభ్యులగా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు , ముస్తాబాద్ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ జెడ్పి కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, మాజీ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు రాచమడుగు సంతోష్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెవుల మల్లేశం, మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరు భారత్ ముస్తాబాద్ మాజీ సర్పంచ్ నల్ల నరసయ్య, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ అన్వర్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, టిఆర్ఎస్వి ముస్తాబాద్ మండల అధ్యక్షులు ఎండి నవాజ్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంచం నర్సింలు,ముక్క మల్లయ్య, జాహింగిర్, కోడె శ్రీనివాస్, శెరయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## లారీ డ్రైవర్ యూనియన్ ధర్నా



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (జనం సాక్షి)**ఉప్పల్ వాయి గోదాంలో లారీలను అన్లోడ్ చేస్తలేరని నిజామాబాద్ జిల్లా లారీ డ్రైవర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏం,డి దావూద్ అలీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సంఘటన కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని ఉప్పల్వాయి మోషంపూర్ గ్రామాల మధ్య గల గోదాంలో గత వారం రోజుల నుండి లారీలను అన్లోడ్ చేస్తలేరని లారీ డ్రైవర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ డ్రైవర్ యూనియన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ అలీ మాట్లాడుతూ గత వారం రోజుల నుండి లారీల ను అన్లోడ్ చేయడం లేదని డ్రైవర్లు ఆగ్రహించి ధర్నా నిర్వహించారు .డ్రైవర్లకు ఇక్కడ కనీసం సౌకర్యాలు కూడా తాగడానికి నీటి సౌకర్యం కూడా లేదని చాయ్ తాగాలన్న మూడు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి అడిగిన ఏం సమాధానం చెప్పకుండా డబ్బులు ఇస్తేనే లారీలను అన్లోడ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్లోడ్ చేయడానికి ఒక్కో లారీకి 4550 రూపాయలు తీసుకుంటూ లారీలను అన్లోడ్ చేయడం లేదని అంతేకాకుండా ఎవరు అదనంగా డబ్బులు ఇస్తారో వారికి త్వరగా అన్లోడ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే సంబంధిత అధికారులు ఈ సమస్యపై స్పందించి డ్రైవర్లకు న్యాయం చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ సివిల్ సప్లై జిల్లా డిఎంకు విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. గోదాం ఇన్చార్జి సందీప్ వివరణ కోరగా డ్రైవర్లకు నచ్చజెప్పి రేపటిలోగా 85 లారీలను అన్లోడ్ చేయిస్తానని హామీ ఇవ్వడంతో డ్రైవర్లు ధర్నా విరమించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ సలీం భాయ్ ,డ్రైవర్లు శంకర్ , అరిఫ్ మోసిన్ ఖాన్ ,సయ్యద్ ,హబీబ్, శంషొద్దీన్ ,సలీం అలీ ఉమ్మడి జిల్లాల లారీ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుల పంపిణీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (జనంసాక్షి)**గణపతి పండుగ వచ్చిందంటే పర్యావరణం కాలుష్యం అవుతుంది. తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన గణపతి ప్రతిమలను గ్రామాల పరిసర ప్రాంతాల్లోని చెరువులు వాగులలో నిమజ్జనం చేయడం ఆనవాయితీ. ఈ క్రమంలో పర్యావరణం దెబ్బతింటుందని ఉద్దేశంతో రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ ఏర్పాటు చేస్తున్నారు.వేములవాడలో భాజపా రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో , మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజలకు మట్టి విగ్రహాల పంపిణీ చేశారు.

# కలెక్టర్ చేతుల మీదుగా మట్టి గణపతుల పంపిణీ




**కామారెడ్డి జిల్లా పద్ధతి ఆగస్టు 26 జనం సాక్షి**సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి 9వ వార్షికోత్సవమును పురస్కరించుకొని మంగళవారం రోజున జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు కార్యాలయ ఉద్యోగులకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులకు మట్టి గణపతుల పంపిణీ చేయడం జరుగింది. అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని మరియు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని శుభాకాంక్షలు తెలుపుతూ పర్యావరణ హితమైన మట్టి గణపతి లను పూజించడం మంచి సాంప్రదాయమని.. అదేవిధంగా జిల్లా ఉద్యోగులకు మరియు జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేయడం జరి గినది.ఈ కార్యక్రమంలో.కామారెడ్డి జిల్లా టీజీఇ జాక్ చైర్మన్ మరియు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి.కామారెడ్డి జిల్లా టీజీఇ జేఏసీ ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా టీజీవోస్ సంఘం అధ్యక్షులు దేవేందర్.టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఎం నాగరాజు మరియు వారి కార్యవర్గ సభ్యులు.టీజీఓస్ జిల్లా కార్యదర్శి సాయి రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యులు.వివిధ శాఖల అధికారులు అధికారులు.కామారెడ్డి జిల్లా ట్రెసా కార్యవర్గ సభ్యులు జిల్లా క్లాస్ ఫోర్ సంగం కార్యవర్గ సభ్యులు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి కార్యవర్గ సభ్యులు.మరియు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా పారమిత లిటిల్ జీనియస్ పాఠశాల పౌండషన్ డే వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 26 (జనంసాక్షి)** స్థానిక నగరంలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలను పారమిత పాఠశాలల అధినేత డా.ఇ.ప్రసాదరావు ప్రారంభించారు. పారమిత విద్యాసంస్థల్లో భాగంగా కిండర్ గార్డెన్ విభాగంలో పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాలి అనే ఆలోచనతో కిండర్ గార్డెన్ విభాగానికి 15 సంవత్సరాల క్రితం పారమిత లిటిల్ జీనియస్ పాఠశాల అని నామకరణం చేశారు. ప్రతి సంవత్సరం నిర్వహించే పౌండషన్ డే వేడుకలలో భాగంగా ఈ విద్యాసంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల ఛైర్మన్ మాట్లాడుతూ... నైతిక విలువలు, సంస్కృతి సంప్రదాయాలతో కూడిన విద్యను అందిస్తూ ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఒత్తిడి లేనట్టి విద్యను నేర్చుకోవాలని ఆశిస్తూ చిన్నారులకు పారమిత లిటిల్ జీనియస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన ప్రసాదరావు, అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, టి.యస్.వి.రమణ, ప్రధానోపాధ్యాయులు కవిత, బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్తలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పంపిణీ చేసిన టిపిసిసి కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (జనం సాక్షి)**కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13, 21,39,వార్డుల్ మట్టి వినాయకులను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కామారెడ్డి పట్టణంలోని టేక్రియాల్లో 13వ 21, 38,వార్డులో నిర్వహించిన మట్టి వినాయక పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వినాయకులను పంపిణీ చేసిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో,తాజా మాజీ కౌన్సిలర్, జాజావ్ శంకర్ రావు, తాటి లావణ్య ప్రసాద్, పంపరి లత శ్రీనివాస్,,జూలూరి సుధాకర్,,పిడుగు మమత, సాయిబాబా ,క్రిడా మాజీ అధ్యక్షులు,పిట్ల రాములు,,రంగా రమేష్, ఆబిద్,చేవెళ్ల రాజు, బల్ల శీను,,కోటి,బండారి శ్రీకాం త్, పండు శ్రీకాంత్,నిరంజన్, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీల్లో నలంద విద్యార్థుల ప్రతిభ



**ఆర్మూర్, ఆగస్టు 26 (జనంసాక్షి):**నిజామాబాద్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో నలంద విద్యార్థిని వి ద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి సర్టిఫికెట్స్ మెడల్స్ గెలుచుకున్నారు. జిల్లా స్థాయి లో ప్రథమ స్థాయి లో నిలిచి రాష్ట స్థాయికీ ఎంపిక అయిన వైష్ణవీ, సహస్ర విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలిపారు.చదువుతో పాటు ఆటలు కూడ మానసిక శారీరక వికాసానికి, దుగుదలకి ఎంతో ముఖ్యమని, క్రీడల పోటీల్లో విద్యార్థులను ప్రోత్సహి ంచేందుకు పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ ముందు ంటామని చెప్పారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థిని ఎంపిక



**రాయికల్ ఆగస్టు 26(జనం సాక్షి):**ఇటీవల జగిత్యాల జిల్లా స్వామి వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అల్లీపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాంశాకు చెందిన . అనూష %shotput% విభాగ ంలో ప్రథమ స్థానం సాధించి ఈనెల 30,31తేదీలలో మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ తెలిపారు ఎంపికైన విద్యార్థినిని పీడీ క్రిష్ణ ప్రసాద్, ఉపాద్యాయులు,గ్రామ పెద్దలు అభినందించారు.

## నీళ్లు ఉన్నా చెరువు నింపడానికి వీలు లేకుండా పోయింది రైతులు



**గంభీరావుపేట ఆగస్టు 26 (జనం సాక్షి):**నీళ్లు ఉన్నా చెరువులోనికి నేను నింపడానికి వీలు లేకుండా పోయింది.. వివరాల్లోకెళ్తే గంభరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ చింతలచెరువు పూర్తిస్థాయి నీటి మట్టం నిండి మత్తడ దూకుతుంది, దాని నుండి నీరు వృధాగా పోకుండా ఆలుమగల చెరువు నింపడానికి వీలుంటుంది, కానీ మధ్యలో నుండి పైప్ లైన్ వేయడం వల్ల, చెరువు లోనికి నీరు వెళ్లకుండా పోతుందని ఆలుమగలు చెరువు కింద ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అధికారులకు చాలాసార్లు విన్నపించిన పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా దాన్ని పర్యవేక్షించి ఆలుమగలు చెరువు నింపాలని రైతులు కోరుకుంటున్నారు. దీనివల్ల దాదాపు 800 ఎకరాలు పంట పొలాలకు నీరు అందుతుందని దీనివల్ల ఖరీఫ్ రబీ రెండు పంటలు పండుతాయి అని రైతులుమారావేణి మహేష్ 'కోటయ్యగారి కృష్ణ. సత్యం రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. రాజాం పర్షురామ్.పోషిరెడ్డీ. సురేందర్ రెడ్డీ. పిల్లి మల్లయ్య కోరారు,

## విద్యార్థుల ద్వారా పర్యావరణహిత మట్టి గణపతుల తయారీ



**బోధన్, ఆగస్టు 26 ( జనంసాక్షి ) :** సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పర్యావరణహిత మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఇష్టదైవం అయినటు వంటి మట్టి వినాయకులను తయారు చేశారు మరియు చాలామంది ముస్లిం విద్యార్థులకు కూడా ఆకర్షణీయమైన విగ్రహాలను తయారు చేసి మత సామరస్యాన్ని చాటారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారిని రాజీమంజిష విద్యార్థులకు అభినందించారు. మట్టి వినాయకుల తయారీ ఆవశ్యకతను పర్యావరణహిత గణేష్ ఏర్పాటు చేయడం మూలంగా కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్ యాదవ్, విట్టల్ కాంబ్లే, దండు రాజ్ కుమార్, గాండ్ల అబ్బాయ, విజయ్ కుమార్, అరుణ్ కుమార్ ,స్వామి, సంగీత్ రావు, విజయలక్ష్మి ,లక్ష్మి , సాయిలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలోలోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండద్దు..డీఎల్పీఓ



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 26 జనం సాక్షి.**..మండలంలోని బెజ్గం చెరువు తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రకుంట తండాలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎల్లారెడ్డి డిఎల్పిఓ సురేందర్ సందర్శించడం జరిగింది.పాఠశాలలోనే రికార్డులను పరిశీలించి విద్యార్థులతో మాటాడారు.దాంతోపాటు తండాలో అమలవుతున్న పారిశుద్ధ పనుల నిర్వాణ తీరుపై,తాగునీటి సరఫరాపై తండావాసులతో అడిగి తెలుసుకున్నారు.వర్షాకాలం సందర్భంగా తండావాసులు అందరూ అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండరాదని తెలిపారు.అలాగే తండాలో చేపట్టబోయే నూతన గ్రామపంచాయతీ నిర్మాణం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనిత ,గ్రామస్తులు ఉన్నారు.



## కల్వచర్లలో తాళం వేసిన ఇంట్లో చోరీ

### 15 తులాల బంగారం, 30 తులల వెండి చోరీ

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కల్వచర్ల గ్రామానికి చెందిన గదాల లక్ష్మి తన కూతురి ఇంటికి వెళ్లగా, కుమారుడు రాంబాబు కరీంనగర్ కు తన అత్త గారింటికి వెళ్లాడు. సోమవారం సాయంత్రం లక్ష్మి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. దీంతో కంగారు పడి ఇంట్లోకి వెళ్లి చూడగా దాదాపు 15 తులాల బంగారంతో పాటు 30 తులాల వెండి కనిపించకపోవడంతో దొంగలు పడి ఎత్తుకుపోయినట్లు గుర్తించిన ఆమె పోలీ సులకు ఫిర్యాదు చేసింది. దీంతో మంథని సీఐ రాజు, రామగిరి ఎస్సై దివ్య ఘటనాస్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం

### పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



**జమ్మికుంట, ఆగస్టు 26 (జనం సాక్షి):** జమ్మికుంట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి విగ్రహాల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి భాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సీసం, క్రోమియం, పాదరసం వంటి మూలకాలు భూమిలో చేరడం వల్ల మానవుడు తీసుకొనే ఆహారం తో మనిషిలోకి విష రసాయానాలు చేరుతున్నా యన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ఫ్యారిస్ తో తయారు చేసే విగ్రహలు నీటిలో కరగడానికి సంవత్సరాలు పడుతుందని అన్నారు. మట్టి తో తయారు చేసే విగ్రహాలు నీటిలో త్వరగా కరుగుతాయన్నారు. మట్టి గణపతులను వినియోగించే విధంగా ప్రజలు, ఆర్పీలు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సీనియర్ అసిస్టెంట్ లు భాస్కర్, వాణి, ఈ ఈ వార్డు ఆఫీసర్లు,ఆర్పిలు, పరిశుద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి పూజిద్దాం

### పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**కథలాపూర్, ఆగస్టు 26 (జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని పోసానిపేట ఎంపీ యుపిఎస్ పోసానిపేట పాఠశాలలో మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదంతో దాదాపు 50 మట్టి గణపతిని విద్యార్థులు తయారు చేయడం జరిగింది. విద్యార్థులకు చిన్నప్పటినుండే భక్తి భావం నేర్పడంతో వాళ్లకు తల్లిదండ్రులతో మరియు పెద్దలతో క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదవాలని ఉపాధ్యాయుల ఆకాంక్షల తో మట్టి గణపతులను తయారు చేయించడం జరిగింది. మరియు వాటిని ఇంటికి తీసుకెళ్లి పూజిద్దాం రేపు మట్టి గణపతిని పూజిద్దాం అని నినాదంతోటి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుండేటి రవికుమార్ మరియు ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ఔట్సోర్సింగ్ సిబ్బంది జీతాలు ఇవ్వండి



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 26 జనం సాక్షి.**..మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ గోపాల్పేటలో పనిచేస్తున్న అవుటుసోర్సింగ్ సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్,అటెండర్ మరియు నైట్ వాచ్మెన్లకు సంబంధించి గత ఆరు నెలలు మార్చి 25 నుండి ఆగస్టు వరకు జీతాలు రాలేవని జీతాలు ఇవ్వండి అంటూ స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు పాఠశాల ఆవరణ ఎదుట ప్రగాఢ్లు పట్టుకొని కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు.సకాలంలో జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ మరియు స్కూళ్లకు రావడానికి కనీస చార్జీలు కూడా లేక ఇబ్బందిగా ఉందని,త్వరగా జీతాలను ఇప్పించాలని కోరుతూ ప్రిన్సిపాల్ రాంప్రసాద్కు వినతి పత్రాన్ని అందజేసి సంబంధించిన ఉన్నత అధికారులకు పంపించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు ఉన్నారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

**గంభీరావుపేట ఆగస్టు 26 (జనం సాక్షి):**గడ్డి మందు త్రాగి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని గజ సింగవరం గ్రామంలో చోటుచేసుకుంది, పోలీసుల వివరాల ప్రకారం రాయ లింగు సతీష్, తండ్రి వెంకయ్య వయస్సు 35 సంవత్సరాలు, అప్పుల బాధతో గడ్డి మందు తాగి , అశ్విని హాస్పిటల్ చికిత్స పొందుతూ ఆదివారం రోజు చనిపోయినట్టుగా మృతుని భా ర్య మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు

## మట్టి వినాయకుడిని పూజిద్దాం




**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 26 (జనం సాక్షి)**సిరిసిల్లలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మట్టి ప్రతిమలను పూజించాలని,ప్లాస్టర్ ఆఫ్ పారిస్,కృత్రిమ రంగుల వల్ల కలిగే నష్టాలను తెలిపారు.విద్యార్థులకు మట్టి గణపతిని తయారు చేసే విధానాన్ని తెలియజేసి, విద్యార్థులచే మట్టి విగ్రహాలను తయారు చేయించడం జరిగింది. వీటిని విద్యార్థుల తల్లిదండ్రులకు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్,నందిని,లావణ్య,రజిత,ప్రవళిక, చందన,కరుణ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో మట్టి గణపతుల పంపిణీ

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 26 (జనం సాక్షి) :**సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో మంగళవారం బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా కొనసాగుతున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుండడం ప్రశంసనీయమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలోనూ ప్రభుత్వపరంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ప్రభు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదర్శం ఆ ఆంగ్ల ఉపాధ్యాయుడు



సదాశివ నగర్ ఆగస్టు 26 (జనం సాక్షి) పేదమధ్య తరగతి విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అండగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నాడు ఈ ఆంగ్ల మాధ్యమం బోధించే ఉపాధ్యాయుడు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన బి రాజేశ్వర్ అనే ఉపాధ్యాయుడు విద్యార్థులకు అండగా ఉంటూ అందరి మన్ననలు పొందుతున్నాడు. పాఠశాలలో చదివే 80 మంది విద్యార్థులకు షూ, బెల్టు,టై ఉచితంగా అందజేశారు.పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పాయల్ అనే విద్యార్థిని ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నందున 2000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తో పాటు తోటి ఉపాధ్యాయులు పాఠశాలకు, విద్యార్థులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు రాజేశ్వర్ ను అభినందనలు తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించడం కోసమే ఉపాధ్యాయుడు రాజేశ్వర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగే విద్యార్థిని విద్యార్థులు పేద మధ్యతరగతి కుటుంబాల నుండి వస్తారు కనుక వారికి ప్రోత్సాహం కలిగించడం కోసమే ఇలాంటి కార్యక్ర మాలు చేస్తున్నను. విద్యార్థులు,ఉన్నతచదువులుచదివి మంచి భవిష్యత్తు ఎంచుకోవాలని సూచించారు.

# ముదిరాజులను బిసి ఏలోకి మార్చాలి



రుద్రంగి ఆగస్టు 26 (జనం సాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొండ్ల సత్యం ఆధ్వ ర్యంలో ముదిరాజ్ సంఘ సభ్యు లు ముదిరాజ్ కులస్తులను బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చా లని కోరుతూ ఇందిరా చౌక్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో పుష్పలత కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు మాట్లా డుతూ....ముదిరాజులు రాజకీయంగా, ఆర్థికంగా ,సామాజి కంగా, విద్యాపరంగా ,ఉద్యోగ పరంగా వెనకబడి ఉన్నారని అన్నారు.అలాగే వృత్తి నిర్వీర్యం కావడంతో ఉపాధి లేక ముది రాజులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ముదిరాజ్ కులాన్ని బీసీ.డి నుండి బీసీ ఏ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే సావిత్రి భాయి పూలే దంపతుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమనికి పెద్ద ఎత్తున తరలివెళ్లారు.రాష్ట్ర ప్రభుత్వం పూలేవిగ్రహ ఆవిష్కరణ అధికారికంగా నిర్వహిచ దంసంతోసకరమని అన్నారు. ఇట్టి కార్యక్ర మంలో ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ ఫౌండేషన్ తరపున లడ్డూలు పంపిణీ చేసిన షబ్బీర్ అలీ



కామారెడ్డి జిల్లా పద్ధతి ఆగస్టు 26 (జనం సాక్షి)వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ వినాయక మండపాలకు షబ్బీర్ అలీ ఫౌండేషన్ తరపున లడ్డులు పంపిణి చేసారు. వినాయకుని ఆశీసులు అందరిపై ఉండాలని ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలను తీసు కురావాలని షబ్బీర్ అలీ ఆశభావం వ్యక్తం చేసారు. వినాయక చవితి అనేది భక్తి సంస్కృతి మరియు ఐక్యతను చాటిచెప్పే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ కుటుంబాలతో కలిసి సంతోషంగా పండుగ జరుపుకోవాలని షబ్బీర్ అలీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ సురేష్ శెట్కార్ గారు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని సంరక్షిద్దాం

పెద్దపల్లి,ఆగస్టు 26(జనంసాక్షి) : మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని సంరక్షిద్దామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని తెనుగువాడ ఎంపీ.పీ.ఎస్. పాఠశాలనులి సందర్శించారు.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతుల గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి తరగతి గదులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. పాఠశాలలోని విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలను కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని, ప్రతి ఒక్కరూ



మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కలెక్టర్ కోరారు. పాఠశాలలోని పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి జిల్లా ప్రజలకు కలెక్టర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఏ.ఈ.సతీష్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులనే పూజిద్దాం - పర్యావరణాన్ని రక్షిద్దాం



పెద్దపల్లి,ఆగస్టు 26(జనంసాక్షి) : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల తయారీ, ప్రదర్శన మరియు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాల తయారీ విధానాన్ని తెలియపరిచినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులు స్వయంగా చేతులతో మట్టి వినాయకులను తయారుచేసి, ఆ ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పి ఓ పి) విగ్రహాల కంటే మట్టి విగ్రహాలు నీటిలో త్వరగా కరిగి, ప్రకృతిని కలుషితం చేయవు.నదులు, చెరువులు, జలాశయాలలో జీవించే చేపలు, జలజీవులపై హానికరమైన ప్రభావం ఉండదు. కరెస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ వినాయక చవితి విశిష్టతను వివరిస్తూ వినాయక చవితి అనేది మన ఆరంభ దేవుడైన శ్రీ వినాయకుని పుట్టిన రోజు. ఆయన్ని విఘ్ననాశకుడు, బుద్ధి ప్రదాత, మరియు శుభ కార్యాల ప్రారంభ కర్తగా భావిస్తారు. ఈ పండుగ ద్వారా పిల్లలలో సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక విలువలు పెంపొందించబడతాయన్నారు. వినాయకుని రూపం సృష్టిని, సహనం, విజ్ఞానం మరియు వినయాన్ని ప్రతిబింబిస్తుంది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష క్రియాత్మక విజ్ఞానం, సృజనాత్మకత, కళా ప్రావీణ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ, సంప్రదాయాల పరిరక్షణ గురించిన అవగాహన కలిగించబడింది. ఈ వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణాన్ని కాపాడుతూ, సంప్రదాయాలకు కట్టుబడి జరుపుకుందాం అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పిల్లలు ఉత్సాహంగా మట్టి వినాయక విగ్రహాల తయారీలో పాల్గొనడం జరిగింది. అనంతరం విద్యార్థుల పోషకులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులు వద్దు - మట్టి గణపతులే ముద్దు అనే సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆయా గ్రామాల్లో 70,000 శ్రీనిధి రుణాలు రికవరీ



నాగిరెడ్డిపేట్,ఆగస్టు 26 జనం సాక్షి. ..మండలంలోని బంజారా తండా, ఆత్మకూర్,గోలిలింగాల గ్రామాలలోని మహిళా సంఘాలు తీసుకున్నటువంటి శ్రీనిధి రుణాలను సోమవారం రికవరీ టీం వసూలు చేసినట్లు మండల ఇన్చార్జి ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ తెలిపారు.బంజారా తండా 10,000,ఆత్మకూర్ 50,000, గోలిలింగాల పదివేల,,453 రుణాలను రికవరీ చేసినట్లు మండల ఇన్చార్జి ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీలు దత్తు,శ్రీనివాస్ రెడ్డి, సుజాత,వివోలు రాజు,రమణ ప్రసాద్ పాల్గొన్నారు.

# దోమకొండ మండల కేంద్రంలో జాతీయ క్రీడల ప్రారంభం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (జనం సాక్షి)మంగళవారం దోమకొండ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జాతీయ క్రీడలు ఫోర్ట్ వారి సహకారం తో ప్రారంభించడం జరిగింది.మండలంలోని 10 పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ఇట్టి పోటీల్లో పాల్గొన్నారు తదు పరి మండల కేంద్రం లోని



బాలుర పాఠశాల ను సందర్శిం చడం జరిగింది ఇందులో భాగంగా ఉపాధ్యాయుల హాజరు ను పరిశీలించడమైనది తరువాత స్టూడెంట్స్ హాజరు పరిశీలించడమైంది. మరియు మధ్యాహ్నం భోజనం పిల్లలతో కలిసి వారికి మెనూ ప్రకారం ఆహారం అందించాలని సంబంధిత ఇంచార్జి హెడ్ మాస్టర్ గారిని ఆదేశించారు.అక్కడ ఉన్న పరిస్థులను చూసి హర్షం వ్యక్తం చేసారు ఇట్టి కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, తాసిల్దార్ సుధాకర్ మరియు ఎంఈఓ విజయకుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ మానిక, యస్ ఐ హాజరైనారు.



# విదేశీ ఉపాధి కు భరోసా గా టామ్ కామ్ : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**○ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యాచరణ ○ పట్టణంలో డార్క్ ఏరియా(చీకటి ప్రదేశం) లేకుండా పటిష్ట చర్యలు ○ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారికి భారీ జరిమానాలు విధించాలి ○టామ్ కామ్ పై విద్యార్థులు సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి ○ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని సంరక్షిద్దాం ○ పెద్దపల్లిలోని తెనుగువాడ ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,ఆగస్టు 26(జనంసాక్షి) :**
విదేశీ ఉపాధి కు భరోసా గా టామ్ కామ్ పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టామ్ కామ్ కోర్సుల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి టామ్ కామ్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా విదేశాలలో సరైన ఉపాధి అవకాశాలు మన యువతకు అందించడం జరుగుతుందని అన్నారు.టామ్ కామ్ సంస్థ విదేశీ నియామక దారులతో అనుసంధానం చేసి అవసరమైన డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్ శిక్షణ వంటి సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు.టామ్ కామ్ సంస్థ ద్వారా అందే ఉపాధి అవకాశాలు, వాటికి కావాల్సిన నైపుణ్యం, విద్యార్హతలు , అందే ఆదాయం, అక్కడ వసతి ఇతర వివరాలు సంపూర్ణంగా విద్యార్థులు తెలుసుకోవాలని, తమకు ఉన్న ప్రతి సందేహాన్ని ట్రైనర్ల నుంచి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (?14-16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( ?32.76-34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ - ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( 6-10 లక్షలు వార్షిక ప్యాకేజ్)గ్రీస్ - హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (?12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు.విదేశీ ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకునేందుకు ఆసక్తి గల యువతీ యువకులు తమ రెస్యూమ్ ను టామ్ కామ్ సంస్థ కు పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. విదేశాలలో ఉపాధి పొందేందుకు ఆసక్తిగల పెద్దపెల్లి జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్, శిక్షణ కోసం అవసరమయ్యే ఖర్చులో 20 శాతం వరకు పెద్దపల్లి జిల్లా యంత్రాంగం నుంచి సబ్సిడీగా అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. టామ్ కామ్ సంస్థ అందించే వివిధ కోర్సులు ఉపాధి అవకాశాలపై యువత సంపూర్ణ అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు టామ్ కామ్ సంస్థ అందించే విదేశీ ఉద్యోగ అవకాశాలు తదితర అంశాల పై ట్రైయినర్లు సంపూర్ణ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టామ్‌కామ్ మేనేజర్ శ్రీమతి ఎస్. షబ్నా, జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, జిల్లా పరిశ్రమల అధికారి ఏ.కీర్తి కాంత్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

**ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యాచరణ**

పెద్దపల్లి పట్టణంలో ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి మున్సిపాలిటీ పనితీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో 30 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు జిల్లా కేంద్రంలో త్రాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు పై నల్ల నీరు వృధాగా వదిలే వారికి నీటి కనెక్షన్ తీసివేయాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి పట్టణంలో డార్క్ ఏరియా ఉండకుండా అవసరమైన కొత్త విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. రోడ్డుపై ఓపెన్ ట్రాన్స్ఫార్మర్ ఉండకుండా చూడాలని, థర్డ్ వైర్ సమస్య విద్యుత్ శాఖ తో సమన్వయం చేసుకుంటూ నివారించాలని అన్నారు.ప్రతి రోజు 100% ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలని, రెండు నెలల్లో పూర్తి స్థాయిలో తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బహిరంగంగా రోడ్డు పై చెత్త వేసే వారికి భారీ జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు. కాలువలలో, మెయిన్ రోడ్డు, బహిరంగ ప్రదేశాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి రోజు పట్టణంలో ఫాగ్గింగ్ చేయాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చేయాలని, వినాయక మండపాల సమీపంలో పరిశుభ్రత పాటించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, ఏ.ఈ.సతీష్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



**మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని సంరక్షిద్దాం**

మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని సంరక్షిద్దామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని తెనుగువాడ ఎంపీ.పీ.ఎస్. పాఠశాలనులి సందర్శించారు.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతుల గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి తరగతి గదులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. పాఠశాలలోని విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలను కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని, ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కలెక్టర్ కోరారు. పాఠశాలలోని పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి జిల్లా ప్రజలకు కలెక్టర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఏ.ఈ.సతీష్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ నిధులతో సింగసముద్రం పెద్ద కాలువ పుటిక తీత పనులు ప్రారంభం...

**గంభీరావుపేట ఆగస్టు 26 (జనంసాక్షి):**
గంభీరావుపేట మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే, కేటీఆర్ నిధులతోసింగసముద్రం పెద్ద కాలువ, పుటిక తీత పనులు మరియు ముళ్ళపదలు పనులు మంగళవారం రోజు ప్రారంభించారు, బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షుడు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా కాలువలో ముళ్ళ పొదలు, మట్టి పేరుకుపోయి రైతుల పంట పొలాలకు నీరు అందక ఇబ్బంది పడుతున్నారని, దాదాపు ఈ పుటిక ముళ్లపదలు తొలగించడం వల్ల ఈ కాల్వ ద్వారా 2000 ఎకరాలు నీరు అందుతుందని, అంతేకాకుండా పొన్నాలపల్లి లక్ష్మీపూర్, ఎల్లారెడ్డిపేట మండలం వరకు నీరు పోయి పంట పొలాలకు నీరు అందుతుందని దీని ద్వారా రైతులకు మేలు జరుగుతుందని, తెలిపారు, కాల్వ కింద ఉన్న రైతులు హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, సెస్ డైరెక్టర్ నారాయణరావు, టౌన్ అధ్యక్షుడు, వెంకట్ యాదవ్, అభిలాష్, కమలాకర్ రెడ్డి, కూర సురేష్, మీను, నాగరాజు గౌడ్, చిట్టెంపెల్లి రాజు, వేణు, బి ఆర్ ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి..

**గంభీరావుపేట ఆగస్టు 26 (జనం సాక్షి):**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గణేష్ ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, డి జే లు, మరియు విద్యుత్, వల్ల జరుగుతున్న ప్రాణ నష్టాల గురించి, సమావేశం నిర్వహించారు, మరీ ముఖ్యంగా పూర్తి అనుమతితోని గణేష్ ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, పంచాయతీరాజ్ రెవెన్యూ పోలీస్ ఇతర శాఖలతో మండల పరిషత్తులు సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్, ఎమ్మార్వో, మారుతి రెడ్డి, ఎస్సై అనిల్ కుమార్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.



## స్వయం ఉపాధి శిక్షణతో పాటు సాంకేతిక పరిజ్ఞానంలోను యువత నిష్ణాతులు కావాలి

**✧శిక్షణ కేంద్రాల్లోనే యువత నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి..**
**✧యువత సేవా భావం అలవర్చుకోవాలి.**
**✧ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్..**

**రాయికల్ ఆగస్టు 26(జనం సాక్షి):**
రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో నిరుద్యోగ యువతకు జిఎంఆర్ వరలక్ష్మి,ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా అందిస్తున్న ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, టైలరింగ్, హెూం ఎయిడ్ హెల్త్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుద్యోగ యువత కోసం మహారాష్ట్ర మాజీ గవర్నర్ చేన్నమనేని విద్యాసాగర్ రావు, జిఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆశయాలతో స్థాపించిన ఈ భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి,ప్రతిమ ఫౌండేషన్ సేవలు అమోఘం అని కొనియాడారు.పలు కోర్సుల్లో శిక్షణ పొందిన నిరుద్యోగ యువత,స్వయం ఉపాధి కోర్సులతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని,నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. హెూం ఎయిడ్ హెల్త్ కోర్స్ యువతులు సేవాభావాన్ని అలవర్చుకుంటూ ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్,చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ ఇంచార్జీ ఏ.ఎం.రాజురెడ్డి, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి సాయి శ్రీనివాస్, ప్రిన్సిపల్ మహేష్,ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి,ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేంధర్, చిరంజీవి, కృష్ణవేణి,వనిత, ఏఎంసి చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, స్థానిక నాయకులు, యువతీ,యువకులకు పాల్గొన్నారు.



# బీర్కూర్‌లో మొరం లొల్లి

○ కామారెడ్డి కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

○ తహసీల్దార్ నాయకుల మధ్య వార్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 26 (జనం సాక్షి)**
కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలో మొరం లొల్లి రాజుకుంది. అది చిలికి చిలికి గాలి వానలా తయారైంది. ఈ విషయంలో స్థానిక నాయకులకు మండల తహసీల్దార్ కు మధ్య చిన్నపాటి వార్ జరిగింది. బీర్కూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లకు మొరం కావాలని లబ్ధిదారులు కోరుతుండగా దానికి బీర్కూర్ తహసీల్దార్ సాయి భుజంగరావు అనుమతులకు ససేమిరా అన్నారు. దీంతో ఈ విషయాన్ని ఇందిరమ్మ లబ్ధిదారులు స్థానిక కాంగ్రెస్ నాయకులకు తెలియపరచగా వారు మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయానికి చేరుకొని మొరం అనుమతి ఇవ్వకుంటే లబ్ధిదారులకు ఇబ్బంది జరుగుతుందని కోరారు. అయినప్పటికీ తహసీల్దార్ తమకు జిల్లా కలెక్టర్ నుండి మొరం తరలింపుకు ఉచితంగా అనుమతి ఇవ్వవద్దని పక్కా ఆదేశాలు ఉన్నాయని, ఖచ్చితంగా ఒక్క ట్రాక్టర్ కు 300 రూపాయలు చెల్లించి అనుమతి తీసుకోవాలని చెప్పడంతో అగ్రహించిన కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వమే చెప్పినప్పుడు మొరంకు డీ డీ కట్టడం ఏమిటని ప్రశ్నించారు. దీంతో మొరం తరలింపుకు అనుమతులు ఇచ్చినట్లు ట్రాక్టర్ యజమానులు తెలిపారు.

**కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ :**
కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించిన ఆదేశాలను బీర్కూర్ రెవిన్యూ అధికారులు మంగళవారం బేఖాతర్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు అవసరం అయిన మొరంను ఉచితంగా తరలించవద్దని, ఖచ్చితంగా ఒక్కో ట్రాక్టర్ కు 300 రూపాయలు కట్టించుకోవాల్సిందేనని చెప్పినప్పటికీ ఉచితంగానే ఇవ్వడం ఏమిటన్న చర్చ మండలంలో జోరుగా సాగింది. అయినప్పటికీ రాత్రి 7 గంటల వరకు కూడా ఆపండన్న అధికారులు ఎవ్వరూ లేకపోవడం గమనార్హం.

**మొరం అనుమతి ఇవ్వలేదు**
**బీర్కూర్ తహసీల్దార్ సాయి భుజంగరావు**
పై విషయమై బీర్కూర్ తహసీల్దార్ ను వివరణ కోరగా బీర్కూర్ మండల కేంద్రంలో మంగళవారం తరలించిన మొరంకు గాని, తవ్వకాలకు కానీ తాను అనుమతి ఇవ్వలేదని తేల్చి చెప్పారు. సమయం అరున్నర గంటలు అవుతున్నా ఇంకా మొరం తవ్వకాలు, రవాణా జరుగుతోందని తెలపగా ఇప్పుడే తమ మండల గిర్దావార్ విజయ్ కుమార్ ను పంపుతానని సమాధానం ఇవ్వడం కొసమెరుపు.

# జిల్లా ప్రజలకు కలెక్టర్ వినాయక చవితి శుభాకాంక్షలు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 26 (జనం సాక్షి) :**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించే ఆది దేవుడైన గణేష్ చతుర్థి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగ ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నింపాలని, గణనాథుడి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అభిలషించారు. పర్యావరణానికి హాని కలుగని విధంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తి శ్రద్ధలతో పూజించాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.

# దోమకొండ మండల కేంద్రంలో జాతీయ క్రీడల ప్రారంభం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (జనంసాక్షి)**
మంగళవారం దోమకొండ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జాతీయ క్రీడలు ఫోర్ట్ వారి సహకారం తో ప్రారంభించడం జరిగింది.మండలంలోని 10 పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ఇట్టి పోటీల్లో పాల్గొన్నారు తదుపరి మండల కేంద్రం లోని బాలుర పాఠశాల ను సందర్శించడం జరిగింది ఇందులో భాగంగా ఉపాధ్యాయుల హజరు ను పరిశీలించడమైనది తరువాత స్టూడెంట్స్ హాజరు పరిశీలించడమైంది. మరియు మధ్యానం భోజనం పిల్లలతో కలిసి వారికి మెనూ ప్రకారం ఆహారం అందించాలని సంబంధిత ఇంచార్జి హెడ్ మాస్టర్ గారిని ఆదేశించారు.అక్కడ ఉన్న పరిస్థులను చూసి హర్షం వ్యక్తం చేసారు ఇట్టి కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, తాసిల్దార్ సుధాకర్ మరియు ఎంఈఓ విజయకుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ మానిక, యస్ ఐ హాజరైనారు.




# నాకు ప్రాణహాని ఉంది

## మీడియా సాక్షిగా ఒంటరి మహిళ ఆవేదన

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 26 (జనం సాక్షి) :**
ప్రహరీ గోడ విషయంలో స్థానికుల నుండి తనకు ప్రాణహాని ఉందని మీడియా సాక్షిగా ఒంటరి మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిజామాబాద్ జిల్లాలోని డొంకేశ్వర్ జి జి నడకుడ గ్రామానికి చెందన మాడవేడి గోదావరి గ్రామంలోని తన సొంత ఇంటికి సంబంధించి గ్రామపంచాయతీ అనుమతి ప్రకారం ప్రహరీ గోడను నిర్మించుకున్నారు. అయితే ఈ గోడను నిర్మించుకోకుండా తమ చుట్టుపక్కల ఉండే కొమరం వెంకటి, అతని భార్య నాగమణి, కొమురం లక్ష్మి, మగ్గిడి అలియాస్ బుర్కా రవి, జవ్వాజి రాజేశ్వర్ గౌడ్, జవ్వాజి శేఖర్ గౌడ్, బొంగోని రాజా గౌడ్, మగ్గిడి గంగుబాయిలపై చట్టరీత్యా పోలీసులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఇటీవల కాలంలో తన ఇంటి వద్దకు వచ్చి వారు గొడవలు చేస్తున్నారని, దుర్భాషలాడుతూ దాడులకు పాల్పడుతున్నారని తనను హత్య చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై నందిపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు మామూలు కేసుగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని గోదావరి ఆరోపించారు. పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైనప్పటికీ తనను %ఝుతీఎ%వేధించడం మానడం లేదని, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారి నుంచి తనకు ఎప్పటికైనా ప్రాణహాని ఉందని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు , జిల్లా పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

# కామారెడ్డిలో 2కె రన్ ప్రారంభం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (జనంసాక్షి)**
ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వైఏటి అండ్ సి విభాగం, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు మరియు జిల్లా కలెక్టర్, కామారెడ్డి అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రంగా వెంకటేశ్వర్ గౌడ్ అద్వర్యంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కామారెడ్డి సహకారంతో మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినము పురస్కరించుకొని ఈనెల 23 నుంచి 31 వరకు వివిధ రకాల ఈవెంట్స్ నిర్వహిస్తున్నాము ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 07:00 గంటలకు మునిసిపల్ కార్యాలయం నుండి ఇందిరా గాంధీ స్టేడియం వరకు 2కే రన్ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ ఎఎస్పీ. చైతన్య రెడ్డి మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వీణ కాగడా వెలిగించి పచ్చ జెండా ఊపి ఇట్టి 2కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమీషనర్. రాజేందర్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కామారెడ్డి, అధ్యక్షుడు, డాక్టర్ జైపాల్ రెడ్డి, సెక్రెటరీ డాక్టర్ అనిల్ కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు, జిల్లా టీఎన్జీవోఎస్ అధ్యక్షుడు. వెంకట్ రెడ్డి హీరాలాల్, ఎస్ డి ఎఫ్ కార్యదర్శి, మరియు క్రీడా సంఘాల కార్యదర్శులు, జిల్లా వ్యాయమ ఉపాధ్యయులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ఇతర క్రీడా సంఘం అధ్యక్ష కార్యదర్శులు, కళాశాల విద్యార్థులు, ఆర్మీ శిక్షణ పొందుతున్న యువకులు మరియు తదితరులు సుమారు 100 మంది 2కే రన్ లో పాల్గొన్నారు.

# మహిళా, శిశు సంక్షేమానికే ప్రాధాన్యత

## నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 26 (జనం సాక్షి) :**
మహిళా, శిశు సంక్షేమం కోసం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, సంపూర్ణ లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో మంగళవారం సాయంత్రం మహిళా, శిశు సంక్షేమ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, సమకూర్చాల్సిన వసతులు, సిబ్బంది ఖాళీలు, సొంత భవనాల నిర్మాణాల స్థితిగతులు తదితర అంశాలపై చర్చించి, ఐ.సీ.డీ.ఎస్ అధికారులకు సూచనలు చేశారు. చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు అన్ని సేవలు అందిస్తున్నందున మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యం పై దృష్టిని కేంద్రీకరించాలని, వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ జరపాలన్నారు.
పిల్లల బరువు, ఎత్తు, లోప పోషణ తదితర అంశాలను నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన వారికి వైద్య సేవలు, అదనపు పోష కాహారం వంటివి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. బరువు తక్కువగా ఉంది, అనారోగ్యంతో ఉండే పిల్లలను పీ.హెచ్.సీలకు రెఫర్ చేయాలని సూచించారు. సీడీపీఓలు, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, అంగన్వాడి కేంద్రాల పనితీరు మెరుగు పడేలా చొరవ చూపాలన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకుంటూ, ప్రతి అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు నాణ్యమైన సేవలు అందేలా చూడాలన్నారు. విద్య, వైద్యారోగ్యం తదితర శాఖలతో సమన్వయం పెంపొందించుకుని, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. కాగా, జిల్లాలో 1501 అంగన్వాడి కేంద్రాలకు గాను, 494 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని, 610 అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, మరో 397 కేంద్రాలు అద్దె భారం లేకుండా వివిధ భవనాలలో నిర్వహించబడుతున్నాయని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ కలెక్టర్ దృష్టికి తేగా, నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీ కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని, డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలలో కొనసాగుతున్న వారి వివరాలతో కూడిన జాబితాను సమర్పించాలని డీడబ్ల్యూఓను ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లోనూ తప్పనిసరిగా ముఖ గుర్తింపు హాజరు సంపూర్ణంగా అమలు జరగాలని, పోషణ్ అభియాన్ ను సమర్ధవంతంగా అమలు చేస్తూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ రాకేష్, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.